కర్నూలు | నంద్యాల
వార్త
8 జూన్, 2024 శనివారం పేజీలు 4


# సంగమేశ్వరునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి,జూన్ 7,ప్రభాతవార్త:** మండలంలో కొలువైన సప్తనదుల సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి సతీమణి ఉమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతామూర్తులకు కాయ కర్పూరం సర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు కార్యకర్తలతో మాట్లాడుతు తెదేపా గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపల్లి అభివృద్ధికి తమ కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, లింగస్వామిగౌడ్, శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, జడ్ వెంకటరెడ్డి, శ్రీనాథరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ తంత్రం.. ప్రజల మధ్య ఫలించని మంత్రం..




**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ సంక్షేమ తంత్రం చెల్లుబాటు కాలేదు..ప్రజల్లోకి సంక్షేమం తీసుకెళ్తే చాలు అనుకున్న జగన్‌కు ఎన్నికల్లోఊహించని తిరుగుబాటు ఎదురైంది..రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 నుంచి అయిదేళ్లుగా కంప్యూటర్ బటన్ నొక్కుతూ పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న డబ్బు ఓట్ల రూపం దాల్చలేదు. ఫలితంగా ఎవరూ ఊహించని ఘోరమైన ఓటమిని వైఎస్‌ఆర్‌సీపీ ఎదుర్కోవాల్సి వచ్చింది.. ఓటమిలోనూ అది అత్యంత అవమానకరమైన పరాజయంగా అధికార పార్టీతో పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..నవరత్నాలు వాటిఅనుబంధ పథకాల కోసం ఏటా 70 వేల కోట్ల రూపాయలను పేద వర్గాలకు అందించినా ఫలితం లేకుండా పోయింది..విచ్చలవిడి అవినీతి, దోపిడి, ఇసుక, ఇతర ఖనిజాలను కొల్లగొట్టటం, మద్యపాన నిషేదం బదులు మధ్యపాన ప్రవాహం తదితర ప్రతికూల అంశాలు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం కన్నా చాలా పెద్దవిగా కనబడటం వల్లనేప్రజలు ఈ తరహ తీర్పు ఇచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు.. ముఖ్యంగా ప్రభుత్వ బడుల నాడు-నేడు, విద్యాకానుక, అమ్మఒడి, వృద్దాప్య పింఛన్‌లు, వైఎస్ఆర్ రైతు భరోసాఆరోగ్యశ్రీ, ఇంటి వద్దకు వచ్చి అందించే పెన్షన్‌లు, ఇంకా అనేక వర్గాలకు అందించే భరోసాలు, కానుకలు, నేస్తాలు,వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఏడాదికి రూ.12,500 నుంచి లక్ష దాకా లబ్ది, ఆరోగ్యశ్రీ ద్వారా రూ లక్ష నుంచి రూ.పది లక్షలు, యువత ఉపాధి, ఇవేమి వైసీపీని ఎన్నికల్లో కాపాడలేక పోయాయి..175 సీట్లకు గానూ కేవలం11 సీట్లకు పరిమితం కావడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది..వైసీపీ ఓటమి ఈ స్థాయిలో ఉంటుందని కూటమిగా ఏర్పడ్డ టీడీపీ, జనసేన, బిజేపిలు కూడా ఊహించలేదనిపిస్తోంది...

**ఆకర్షించిన కూటమి సంక్షేమ మ్యానిఫెస్టో:-** అయిదేళ్ల పాటు ఉచితాలను అందుకున్న లబ్దిదారులైన ప్రజలు కూడా అంతకన్నా ఎక్కువ ఇస్తామని టీడీపీ మ్యానిఫెస్టోలో ప్రకటించటంతో ప్రజలు ఆకర్షితులయ్యారని పరిశీలకులు భావిస్తున్నారు..వైసీపీ ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో ఏటా రూ.70వేల కోట్ల నగదును బటన్ నొక్కి పంపిణీ చేస్తే కూటమి మ్యానిఫెస్టోలో సుమారు రూ.1.65 వేల కోట్లువ్యయమయ్యే పథకాలను అమలు చేస్తామని ప్రకటించటం ప్రజలను ఆకర్షించింది.. వైసీపీ అరకొరగా తప్ప కొత్తగా ఎలాంటి పథకాలను ప్రకటించకపోవటంతో పాటు తమకు వెన్నుదన్నుగా ఉన్న వాలంటర్లీ జీతాల పెంపును కూడామ్యానిఫెస్టోలో ప్రకటించడం ఆ పార్టీని దెబ్బతీసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు..ఇక ఆంధ్రప్రదేశ్‌కు ఇరువైపుల ఉన్నటువంటి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడాటీడీపీ తన మ్యానిఫెస్టోలో చేర్చింది..అన్నిటికి మించి మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తానని మ్యానిఫెస్టో రూపంలో చంద్రబాబు ప్రకటించటం ఎంతో కాలంగా ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను కూడా బాగా ఆకర్షించింది.. వృద్దులు, వికలాంగులు తదితరులకు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ కన్నా మిన్నగా నెలకురూ.4వేలు..అది కూడ ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి వర్తింప చేసేలా చేస్తామని ప్రకటించటం కూటమికి కలసి వచ్చింది.. ఇక 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెల నెల రూ.1500లు ఇస్తామని చేసిన ప్రకటన కూడా కూటమిగెలుపుకు బాగా కలసి వచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు..దీనికి తోడు వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు తప్ప అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదన్న వాదన ప్రజల్లోకి బలంగా వెళ్లిందని రాజకీయ విశ్లేషకులుభావిస్తున్నారు..వృద్ధులకు పెన్షన్ల పంపిణీని స్వాగతించిన యువత.. తమకు ఉద్యోగాలు, తమ భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు.. ఈ విషయంలో కూటమి పార్టీలు న్యాయం చేస్తాయన్న ఉద్దేశ్యంతో కూటమికి పట్టం కట్టారని రాజకీయనిపుణులు వివరిస్తున్నారు..

- వైసీపీలో పనిచేయని సంక్షేమ పథకాల తంత్రం..
- ఏడాదికి రూ.70వేల కోట్లు పంచినా దక్కని విజయం..
- బటన్ నొక్కి పేదలకు సంక్షేమం అందజేత..
- ప్రజలు బటన్ నొక్కి వైసీపీని ఓడించారు..
- రూ 1.65 లక్షల కోట్లు విలువైన పథకాల వైపు జనం మొగ్గు..

### సూపర్ 6 అమలు చేయకపోతే

# ప్రజల పక్షాన పోరాటం

**-వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం**
**- బైరెడ్డి సిద్దార్థరెడ్డి**


2లో

**నందికొట్కూరు,జూన్ 7,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారం కోసం ఇచ్చిన సూపర్-6 పథకాలు అమలు చేయక పోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని శాప్ చైర్మన్ మరియు వైసిపి యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రజలు ఎన్నికలలో ఇచ్చిన తీర్పును స్వాగతిస్తామని, వైసిపి పేదల బడుగు బలహీన వర్గాల కోసం అయిదేళ్ళు అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని, గెలుపు ఓటమిలు సహాజమని, ప్రజలు ఇచ్చిన తీర్పుపై పార్టీ ఆలోచించి లోపాలను సరిదిద్దుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిచి ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదని అప్పుడే వైసిపి నాయకులపై, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతు భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, దీనిని ఖండిస్తున్నామని, అలాగే వైసిపి అధిష్టానం భవిషత్తు ప్రణాళికతో దాడులను అడ్డుకుంటుందని,ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. 2019 ఎన్నికలలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేస్తే ఏపి శ్రీలంక అవుతుందని విమర్శించిన టిడిపి ఇప్పుడు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు వలన ఏపి ఏదేశం అవుతుందని ఆయన ప్రశ్నించారు.

# అధైర్యపడొద్దు..అండగా ఉంటా

**:- కార్యకర్తలకు**
**ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి హామీ**



**మంత్రాలయం,జూన్ 7,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు, నాయకులు,అభిమానులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనన్నారు. గతంలోనే ఎన్నో పోరాటాలు చేశామన్నారు.ఇప్పుడు కూడా అదేతరహాలోనే పోరాటాలు చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.మీకు ఎప్పుడైనా ఇబ్బంది అనిపిస్తే తనకు ఫోనన్ చేయాలన్నారు.లేదా తనను కలిసి సమస్యను తెలుపవచ్చన్నారు.మా అన్న సీతారామిరెడ్డి,కుమారులు ప్రదీప్‌రెడ్డి,ధరణిరెడ్డిలు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు.కాబట్టి ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.నాలుగవసారి నన్ను ఎంఎల్ఏగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు



**బేతంచెర్ల ,జూన్ 7, ప్రభాతవార్త:** మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో ప్రవహించే మద్దులేరు వాగు, ముచ్చట్ల వాగు, మండలంలోని పలు గ్రామాల పరిధిలో ఉన్న చిన్న చిన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మద్దిలేరువాగు జలపాతాలను తలపించే విధంగా ప్రవహిస్తుండడంతో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు ప్రకృతి అందాలను, వాగు ప్రవాహాన్ని తిలకిస్తు కాలక్షేపం చేస్తున్నారు. విద్యార్థులకు సెలవులు ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు చేరుకోవడం జరిగింది. అయితే వసతి గదులు అధికంగా ఉన్నప్పటికి పలువురు భక్తులకు గదులు లభించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఏది ఏమైనా వర్షాలు ముందస్తుగానే ప్రారంభమవ్వడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న ఇబ్బందులు తప్ప ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటలను ముందస్తుగా సాగు చేసేందుకు అన్ని రకాలుగా వాతావరణం అనుకూలిస్తున్నట్లు కనపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు కొంత ఇబ్బందిగా మారింది.

### అరెబియన్ దేశాల వాతావరణం ఉట్టిపడేలా నగరంలో మండి రెస్టారెంట్

**- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ**



**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్త:** నగరంలో ఏర్పాటు చేసిన మండి నైన్ ఆర్ అరేబియన్ రెస్టారెంట్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు పవన్, రవి, మాదవ్, చంద్రశేఖర్‌తో పాటు సిటికెబుల్ జనరల్ మేనేజర్ ఎస్‌కె మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరెబియన్ రెస్టారెంట్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ పరిశీలించారు. దీనికి సంబంధించిన ప్రత్యేకతలను నిర్వాహకులు టీజీకి వివరించారు. అధునాత హంగులతో ఈరెస్టారెంట్‌ను తీర్చిదిద్దాం. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అరెబియన్ దేశాల వాతావరణం ఉట్టిపడేలా నగరంలో మండి అరెబియన్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడ పాతసాంప్రదాయాల నుంచి నూతన సాంప్రదాయాల వైపు అడుగులు వేయాలన్నారు. ప్రస్తుతం రెస్టారెంట్‌లకు మంచి డిమాండ్ ఉందని యువకులు ఏర్పాటు చేసిన అరెబియన్ రెస్టారెంట్ మంచి అదరణతో అభివృద్ధిలోకి రావాలని అకాంక్షించారు. ప్రజలు కూడ ఈరెస్టారెంట్‌ను అదరించాలని అందరి అభిరుచులకు అనుగుణంగా అన్నిరకాల వెరైటి ఆహారపదార్థాలను నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

### సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి సహకరించిన

# ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

**- జిల్లా ఎన్నికల అధికారి**
**కలెక్టరు డా.కె శ్రీనివాసులు**


2లో

**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రభాతవార్త:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పాదర్శకంగా, శాంతియుతంగా విజయవంతంగా ముగిసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా అయినప్పటికి తగినంత సమర్థవంత సిబ్బంది కొరత ఉన్నప్పటికి గత అనుభవం లేకపోయినా సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా ముగించిన ప్రతిఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టరు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు సహకరించిన ప్రజలు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల్లోపోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి మాసం నుండి మరి ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్ విడుదలయిన మార్చి 16 నుంచి జూన్ 4 ఓట్ల లెక్కింపు అయ్యేవరకు ఎన్నికల నిర్వహణలో వివిధశాఖల అధికారుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్నిశాఖల అధికారులు సమన్వయం చేసుకొని సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శంగా పూర్తిచేయడం జరిగిందన్నారు.

### తుగ్గలిలో భారీ వర్షం.. కోతకు గురైన రహదారి..



**తుగ్గలి,జూన్ 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో తుగ్గలిలో 5సెం.మీల వర్షపాతం నమోదైంది. భారీగా కురిసిన వర్షానికి తుగ్గలి నుండి కోతికొండ,ఎద్దులదొడ్డి గ్రామాలకు వెళ్లే రహదారి తుగ్గలి చెరువు వద్ద కోతకు గురి కావడంతో ఆ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు కోతకు గురైన రహదారిని ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక మరమత్తులు చేయించి, వీలైనంత త్వరగా ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులను తీర్చాలని ఆ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# పగుళ్లు ఇచ్చిన కాకిలేరు బ్రిడ్జి...

**- సమీపంలో**
**కోతకు గురైన బీటీ రోడ్డు**


2లో

**మిడుతూరు, జూన్07, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మిడుతూరు సమీపంలోని నంద్యాల రహదారిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాకిలేరు వాగుపై ఉన్న బ్రిడ్జి పగుళ్లు ఇచ్చి ప్రమాదకరంగా మారింది. మిడుతూరు మండలంతో పాటు చుట్టుపక్కల గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాకిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వరద ఉధృతి పెరిగి నీరు పొలాల్లోనే గాకుండా సమీపంలోని గృహాల్లో కూడా చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే శుక్రవారం ఉదయం మరోసారి కాకిలేరు వాగు బ్రిడ్జి పై నుంచి ప్రవహిస్తుంది. అయితే వరదనీటి ఉధృతికి కాకిలేరు వాగుపై ఉనన బ్రిడ్జి పగుళ్లు ఇచ్చి ప్రమాదకరంగా మారింది. అంతేగాకుండా ఈ బ్రిడ్జి సమీపంలో వరద తాకిడికి నంద్యాల రహదారి కోతకు గురై భారీ గుంతలు పడ్డాయి. దీంతో ఆ ప్రాంతంవాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. ఆర్‌అండ్‌బి అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జితోపాటు, యుద్ధ ప్రాతిపదికన రహదారి గుంతలకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.




# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్ ,జూన్ 7, ప్రభాతవార్త:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో మమ్మల్ని ఆదరించి బీసీ కుటుంబం పై ఉన్న నమ్మకంతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు బీసీ జనార్ధన్‌రెడ్డిని గతంలో ఎప్పుడులేని విధంగా అఖండ మెజార్టీతో గెలిపించారని వారికి ఎల్లప్పుడు బీసీ కుటుంబం రుణపడి ఉంటుందని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ ఆవరణంలో గల శ్రీ హజరత్ మీర్ హాశం వలి రహమతుల్లా అలైహి ఉర్ఫ్ దేహలి వాలే సాహెబ్ దర్గాలో ముజావర్ అహమ్మద్ ఉసేన్ ఆధ్వర్యంలో బీసీ జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యే కాగానే ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి మొక్కుబడి తీర్చుకుని దర్గా ముజావర్ అహమ్మద్ ఉసేన్ శుక్రవారం దర్గా నందు మొక్కుబడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా దర్గా నందు ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీసీ ఇందిరారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించిన సందర్భంగా పాతబస్టాండ్ ఆవరణంలో దర్గా నందు మొక్కుబడి తీర్చుకోవడం జరిగిందని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు. అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గంలో తమకు తిరుగులేని మెజార్టీ వచ్చిందని ఆమె తెలిపారు. కావునా బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటామని ఆమె తెలిపారు. అదే విధంగా దర్గా ముజావర్ అహమ్మద్ ఉసేన్ మాట్లాడుతూ బనగానపల్లె ప్రజలు బీసీ జనార్దన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. అదే విధంగా ఆయన దర్గాలో ప్రార్థనలు చేస్తూ బీసీ జనార్దన్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆ అల్లాను కోరుకున్నట్లు అహమ్మద్ ఉసేన్ తెలిపారు.



## ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు



**బనగానపల్లె ,జూన్ 7, ప్రభాతవార్త :** ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రైనీ డీఎస్పీ రఘువీర్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో పలు వీధుల్లో డీఎస్పీ రఘువీర్‌తోపాటు సీఐ గంటా సుబ్బారావు, ఎస్ఐ రామిరెడ్డిలు, బీఎస్ఎఫ్ పోలీసులు, సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ కవాతు పోలీస్‌స్టేషన్ నుండి ఆస్థానం రోడ్డు, పాతబస్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహం, ఎల్ఐసీ ఆఫీస్ మీదుగా కవాతు నిర్వహించారు. అలాగే ద్విచక్రవాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపకూడదని తెలిపారు. ద్విచక్రవాహనదారులు ఆర్‌సీ, లైసెన్స్‌లు కలిగి ఉండాలని సరైన రికార్డులు లేకపోతే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడం చాల సంతోషకరమన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు సిబ్బంది, అధికారులు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగించామన్నారు. ప్రజాస్వామ్య పండుగను జిల్లాలో ఎంతో విజయవంతంగా నిర్వహించడంతోపాటు ఎటువంటి విమర్శలకు అస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషిచేసిందని అభినందించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ ప్రక్షాల ప్రతినిధులు, ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### సూపర్ 6 అమలు చేయకపోతే

## ప్రజల పక్షాన పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

నేను రాజకీయాలలోకి వచ్చి 11 ఏళ్ళు అయిందని నేను ఏనాడు డబ్బులు సంపాంధించాలని అనుకోలేదని, ఎవరి వద్ద పర్సేంటేజీలు కాని భూదందాలు, సారా వ్యాపారాలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి సహాకారంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశానని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మాట్లాడుతు వైసిపికి బలమైన క్యాడర్ ఉందని ఓటమి చెందినంత మాత్రాన భయపడవలసిన పనిలేదని వైసిపి హాయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని రైతుల కోసం ఎత్తిపోతల పథకాలు చేపట్టామమని, నూతన ప్రభుత్వం ఆచరణకాని హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో నిలబెడుతామన్నారు. అనంతరం నియోజకవర్గంలో తమకు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళీ, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జడ్పీటిసి యుగంధర్‌రెడ్డి, తువ్వా చిన్నమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పగుళ్లు ఇచ్చిన కాకిలేరు బ్రిడ్జి...

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి సమయంలో బ్రిడ్జిపై ఉన్న పగుళ్ళు, కోతకు గురై గుంతలుబడిన రహదారి కనిపించనందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా బ్రిడ్జిపై పగుళ్ల వచ్చిన విషయం వాహనదారులకు తెలియకపోవడంతో పాటు, ఆ పగుళ్లపై తిరిగి మరోసారి వరదనీరు ప్రవహించడంతో ఎవరూ గుర్తించలేని పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం



**చాగలమర్రి ,జూన్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని చాగలమర్రిలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈ విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాలలో ఎంపిసి, సీఈసీ గ్రూపులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతనంగా ఈ జూనియర్ కళాశాలను ప్రభుత్వం ప్రారంభించడంతో శుక్రవారం కళాశాలలో చేరేందుకు పదవ తరగతి పాసైన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఇంటింటికి వెళ్లి కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ జూనియర్ కళాశాలను అందుబాటులో ఉంచడంతో ఈ పాఠశాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు మక్కువ చూపుతున్నరన్నారు. విద్యార్థులు ఈ కళాశాలలో చేరి ్ఎంచాలని వారి తల్లిదండ్రులను కోరడం జరిగిందన్నారు. ఈ క్యాంపెయిన్‌లో ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, అంబటి రాజశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, చంద్రమోహన్‌రాజు, సుబ్రహ్మణ్యం గుప్తా, పీడీ దాదాపీర్ ఉన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

– వైకాపా కార్యకర్తల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 7, ప్రభాతవార్త:** తేదేపా కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటామని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు తేదేపా కార్యకర్తల పై టీడీపీకి ఓటు వేశారంటూ దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో గాయపడ్డ బాధిత కుటుంబాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి భరోసానిచ్చారు. ఈ దాడుల్లో తేదేపా కార్యకర్తలైన పెద్ద భాస్కరయ్య గారి భాస ్కర్, రవి, గోవిందుల పై కర్రలు, రాడ్లు, క్రికెట్ బ్యాట్‌లతో వైకాపా కార్యకర్తలు విక్షణరహితంగా దాడి చేశారు. ఈ దాడిలో టీడీపీ కార్యకర్తలు ముగ్గురు తీవ్రంగా గాయపడి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డిలు శు క్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి వారికి అని ్న విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని బీసీ రాజారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జక్కు సురేష్, యనకండ్ల ఖాదర్, నందవరం గ్రామ తేదేపా నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

**చాగలమర్రి ,జూన్ 7, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందయ్య, గిరిరాజ్, సుబ్బయ్య, అంకాల్‌రెడ్డి, శ్రీను, ఆనంద్, రవి, పెద్దమల్లన్న, ఆశీర్వదం, చిన్న వీరయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అప్పగింత



**అవుకు, జూన్ 7, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని శివవరం గ్రామంలో మతిస్థిమితం లేని మహిళ తిరుగుతుండగా గ్రామస్థులు పంచాయితీ సెక్రెటరీకి తెలపగా పంచాయితీ సెక్రెటరీ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివమ్మకు తెలిపారు. ఈవిషయంపై ఎస్ఐ కిరణ్‌బాబుకు తెలియజేయగా ఎస్ఐ కర్నూలులో మిస్సింగ్ కేసు నమోదు అయిందని తెలుసుకొని ఆమె పేరు షేక్ నమినా అని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం సురక్షితంగా అప్పగించారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివమ్మ తెలియజేశారు.

# ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం





**మహానంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం.నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది. ఇది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది.ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడినట్లు తెలుపుతున్నాయి.**

**మహానందీశ్వరాలయం, మహానంది :** ఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది%ళి3ఠి%. ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680-696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగం ఎత్తుగా కాక కొంచెం తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగం కొంచెం అణిగివుంటుందని కథనం. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనాన్ని తెలియచేస్తుంది.ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగం క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంటుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది.ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహాశివరాత్రి పుణ్యదినాన లింగోద్భవసమయలో అభిషేకం, కళ్యాణోత్సవం, రథోత్సవాలు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు.ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. ఆ శిలా స్థంబాలపై ఆ శిల్పి తల్లి తండ్రుల శిల్పాలు చెక్కి తల్లి దండ్రులపై తనకున్న భక్తిని చాటుకున్నాడు. అదే విధంగా స్థంబాలపై, గాంధీ మహాత్ముని ప్రతిమ, ఇందిరా గాంధి ప్రతిమ, జవహర్ లాల్ నెహ్రూ ప్రతిమలను చెక్కి తనకున్న దేశ భక్తిని చాటుకున్నాడు. ఈ క్షేత్రం 19వ శతాబ్ది తొలిభాగంలో కీకారణ్యంగా ఉండేది. 1830లో ఈ ప్రాంతానికి కాశీయాత్ర లో భాగంగా వచ్చిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రాచరిత్రలో భాగంగా ఆ వివరాలు వ్రాశారు. గుడి చుట్టూ సకలఫల వృక్షాలూ ఉండేవనీ, గుడి సమీపంలో ఒక గుడిసె కూడా ఉండేది కాదని అతని వ్రాతల వల్ల తెలుస్తుంది. అప్పట్లో అన్ని వస్తువులు బసవాపురం నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. చివరకు నిప్పు దొరకడం కూడా ప్రయాసగానే ఉండేదని వ్రాశారు. రాత్రిపూట మనుష్యులు ఉండరనీ తెలిపారు. అర్చకునిగా తమిళుడు ఉండేవారనీ, వచ్చినవారు తామే శివునికి అభిషేకం చేసి పూజించేందుకు అంగీకరించేవారని తెలిపారు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది.%ళి5ఠి% నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యం ఉంది. గిద్దలూరు-నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను.

**క్షేత్రచరిత్ర/స్థలపురాణం**

**నంది విగ్రహం, మహానంది పుణ్యక్షేత్రం**

పూర్వీకులు తెలిపిని కథానుసారం.. ఒక రుషి నల్లమల కొండల్లో చిన్న ఆశ్రమం ఏర్పాటు చేసుకొని కుటుంబంతో జీవించేవాడు. అతడు శిలాభక్షకుడై ఎల్లప్పుడు తపోధ్యానంలో నిమగ్నమై ఉండేవాడు. ఆ మేరకు ఆయన్ను అంతా శిలాదుడని (శిలాద మహర్షి) పిలిచేవారు. భార్య తమకు దైవప్రసాదంగా ఒక కుమారుడు ఉంటే బాగుంటుందని ఆకాంక్షించగా.. ఆమె కోరికను తీర్చేందుకు శిలాదుడు ఆ సర్వేశ్వరుడిని గురించిన అత్యంత నిష్టతో తపస్సు ప్రారంభించాడు. కొన్నాళ్లకు అతని భక్తికి మెచ్చిన మహేశ్వరుడు అతని చుట్టూ పుట్టగా వృద్ధి చెందాడు. ఇంకొన్నాళ్ల ఘోర తపస్సు అనంతరం శివుడు ప్రత్యక్షమై... కావల్సిన వరాలు కోరుకొమ్మన్నాడు. దేవాధిదేవుడ్ని చూసిన పారవశ్యంలో శిలాద మహర్షి భార్య కోరిన కోరిక మరిచిపోయాడు! మహాదేవా.. నీ దర్శన భాగ్యం లభించింది. ఇంతకన్నా నాకు ఇంకేమి కావాలి? నిరంతరం నన్ను అనుగ్రహించు తండ్రీ.. అని వేడుకున్నాడు. అయితే దయాళువైన పరమశివుడు మహర్షి మరిచిన భార్య ఆకాంక్షనూ గుర్తుంచుకుని.. మీ దంపతుల కోరిక సిద్ధించుగాక అని దీవించి వెళ్లిపోయాడు. ఆమేరకు పుట్ట నుంచి ఒక బాలుడు జన్మించాడు. శిలాదుడు వెంటనే భార్యను పిలిచి ఇదిగో నీవు కోరిన ఈశ్వర వరప్రసాది... మహేశ్వరుడు అనుగ్రహించి ప్రసాదించిన మన కుమారుడు.. అంటూ ఆ బాలుడిని అప్పగించాడు. వారు ఆ బిడ్డకు 'మహానందుడు' అనే పేరు పెట్టారు. అనంతరం మహానందుడు ఉపనయనం అయ్యాక గురువుల దగ్గర అన్ని విద్యలు నేర్చాడు. తల్లిదండ్రుల అనుమతితో శివుని గురించి తపస్సు చేశాడు. అతని కఠోర దీక్షకు మెచ్చిన పరమశివుడు పార్వతీదేవితో సహా ప్రత్యక్షమై వత్సా.. వరం కోరుకో.. అనగా.. మహానందుడు... దేవాధిదేవా.. నన్ను నీ వాహనంగా చేసుకో... అని కోరాడు. అలాగే అని వరమిచ్చిన శివుడు 'మహానందా.. నీవు జన్మించిన ఈ పుట్ట నుంచి వచ్చే నీటి ధార కొలనుగా మారి అహర్నిశలూ ప్రవహిస్తూ, సదా పవిత్ర వాహినిగా నిలుస్తుంది. చుట్టూ 80 కి.మీ.ల దూరం మహానంది మండలంగా ఖ్యాతి చెంది పరమ పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతుంది. అని వరమిచ్చాడు. తాను ఇక్కడి నవనందుల్లో లింగరూపుడిగా ఉంటానని వరం అనుగ్రహించాడు.

**కోనేరు, మహానంది :** ఈ క్షేత్రంలో ఒకప్పుడు ఒక పుట్ట ఉండేది. ఆపుట్టమీద రోజూ ఒకకపిలగోవు వచ్చి పాలు వర్షిస్తూ ఉండేది. పశు వులకాపరి ఒక ఇది చూచాడు. పుట్టక్రింద బాల శివుడు నోరుతెరచి ఈపాలు త్రాగుతుండేవాడు. ఈదృశ్యం ఆగొల్లవాడు పెద్దనందునితో చెప్పాడు. నందుడువచ్చి చూచాడు. ఆదృశ్యం కంటబడింది. తన్మయుడయ్యాడు. గోవు భయపడింది. అవు పుట్టను తొక్కి పక్కకు పోయింది. ఆ గిట్టలు ఆపుట్టమీద ముద్రితమైనవి. ఇవాల్టికు కూడా అవి మనం చూడవచ్చును. నందుడు తను చేసిన అపరాధానికి విచారించాడు. ఇష్టదైవమైన నందిని పూజించాడు. ఆవు తొక్కిన పుట్ట శిలాలింగం అయ్యేటట్లు నంది ప్రసాదించింది. గర్భాలయం ఎదుట పెద్దనంది ఉంది.దాని ఎదుట చక్కటి పుష్కరిణి. ఈ రెండిటివల్ల ఈ క్షేత్రానికి మహానంది తీర్థం అనే పేరు వచ్చింది. దేవాలయం ప్రాకారం బయట విష్ణుకుండం, బ్రహ్మకుండం అనే రెండు కుండాలు ఉన్నాయి. త్రిమూర్తిత్వానికి గుడిలో స్వామివారు అతీతులు. లింగం ఏర్పడిన వంకలు ప్రకృతి పురుష తత్త్వాలను తెలుపుతాయి. భైరవజోస్యుల మహానందయ్య భార్య ఈ ఆలయ నిర్మాణానికి కారకురాలు. ఇక్కడ ఉన్న కామేశ్వరీదేవి ఎదుట ఉన్న శ్రీచక్రం శంకరాచార్యుల ప్రతిష్ఠ.

**ఆలయ ప్రసిద్ధి :** ఈ ఆలయం కళ్యాణి లేదా పుష్కరణి అని పిలువబడే మంచినీటి కొలనులకు ప్రసిద్ధి చెందింది. ఆలయ నిర్మాణం ఈ ప్రాంతంలో చాళుక్య రాజుల బలమైన ఉనికిని చూపుతుంది.%ళి8ఠి% ఆలయ కొలనులు నిర్మాణాలు విశ్వకర్మల నైపుణ్యాన్ని తెలియజేస్తాయి.

**నవనందులు**

**ప్రధాన వ్యాసం: నవనందులు :** మహానంది, శివనంది, వినాయకనంది, సోమనంది, ప్రథమనంది, గరుడనంది, సూర్యనంది, కృష్ణనంది (విష్ణునంది అని కూడా అంటారు) నాగనంది, ఈ ఆలయాలను నవనందులు అంటారు.%ళి9ఠి ళి10ఠి% కార్తీక మాసంలో సోమవారం రోజున నంద్యాల చుట్టు కొలువై ఉన్న నవనందుల దర్శనం జన్న జన్మల నుండి వెంటాడుతున్న పాప గ్రహ దోషాలన్ని పటాపంచలు అవుతాయని పెద్దల నానుడి. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం లోపల ఈ క్షేత్రాలన్నింటినీ దర్శిస్తే అన్ని దోషాలు తొలగి కుటుంబంలో ఆయురారోగ్యాలతో కోరిన కోర్కెలు ఇట్టే తీరుతాయని భక్తుల ప్రధాన విశ్వాసం. 14వ శతాబ్దం నందన మహారాజుల కాలంలో నవనందుల నిర్మాణ జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. వీటిని దర్శించాలంటే నంద్యాల పట్టణంలో శ్యామ్ కాల్వ గట్టున ప్రథమనందీశ్వర ఆలయం, ఆర్టీసి బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నాగనందీశ్వరుడు, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో సోమనందీశ్వరుడు, బండిఆత్మకూరు మండలం కడమకాల్వ సమీపంలో శివనందీశ్వరుడు, ఇక్కడి నుండి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో కృష్ణనంది (విష్ణునంది), నంద్యాల మహానందికి వెళ్ళే దారిలో కుడి వైపుకు తమ్మడపల్లె గ్రామ సమీపంలో సూర్యనందీశ్వర ఆలయం, మహానంది క్షేత్రంలో మహానందీశ్వరుని దర్శనం అనంతరం వినాయక నందీశ్వరుడు, అనంతరం నంది విగ్రహం సమీపంలో గరుడనందీశ్వర ఆలయాలు కొలువై ఉన్నాయి. వీటికి ప్రత్యేకంగా నంద్యాల ఆర్టీసి వారు బస్సులను ఏర్పాటు చేశారు.

నంద్యాల,జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి :

## 30 శాతం సబ్సిడీతో కంది విత్తనాలు

**గడివేముల, జూన్ 07, ప్రభాతవార్త;** 30 శాతం సబ్సిడీతో కంది విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ కంది ఎల్ఆర్‌జీ-51 మరియు ఎల్ఆర్‌జీ-105 రకాల విత్తనాలు 30 శాతం సబ్సిడీతో ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక కేజీ ధర రూ.140 ఉండగా, సబ్సిడీ రూ.42 పోగా, రైతు రూ.98 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాసు పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి వేలిముద్ర వేసి పొందాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఆర్‌బీకేలను సంప్రదించాలని సూచించారు.

## వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు



**గడివేముల, జూన్07, ప్రభాతవార్త;** గడివేముల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలను 29-04-2024 నుంచి 7-06-2021వ తేదీ వరకు గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారంనాడు ముగింపు వేడుకల సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాలు 40 రోజులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేసవి శిక్షణలో భాగంగా పిల్లలకు కథల పుస్తకాలు చదివించడం, చెస్, పాముల బారకట్ట ఆట, క్యారం బోర్డు మొదలగు ఆటలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల మనోవికాసం కోసం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. అలాగే హైస్కూల్ టీచర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ విరామ సమయంలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదివితే మంచి జ్ఞానం అలవడుతుందన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**గడివేముల, జూన్07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో 7, 8, 9 తరగతుల్లో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 7, 8, 9 తరగతులకు గానూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు టీసీ, స్టడీ సర్టిఫికెట్‌తోపాటు తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో పాఠశాలకు రావాలని సూచించారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులు..
## నిద్రమత్తులో వ్యవసాయాధికారులు..!




**మద్దికెర, జూన్ 7, ప్రభాతవార్త :** మండలంలో నకిలీ విత్తనాల వ్యాపారం గత నెలరోజుల నుండి జోరుగా సాగుతున్నప్పటికీ వ్యవసాయ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని సిఐటియు నాయకులు రాముడు వాపోయారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో పనిచేసే అధికారులు లూజు విత్తనాలు పలానా చోట దొరుకుతున్నాయని చెప్పడం శోచనీయంగా ఉందన్నారు. మండలంలో లైసెన్స్‌లేని ఫర్టిలైజర్ షాపులు, నకిలీ మందు విత్తనాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని తనిఖీలు నిర్వహించాలన్నారు.

## ఐదేళ్లలో ప్రజలకు కష్టాలే మిగిలాయి..

:- ఇక చంద్రబాబు హయాంలో స్వర్ణయుగమే..
:- జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు



**తుగ్గలి, జూన్ 7, ప్రభాతవార్త :** తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి విజయం ప్రజల విజయంగా భావిస్తున్నామని, ఐదేళ్లకాలంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో విసుగు చెందిన ప్రజలు సునామీల కూటమికి ఓట్లేసి గెలిపించారని జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు పేర్కొన్నారు. రామలింగయ్యపల్లె గ్రామంలో ఆయన స్వగృహం నందు పత్తికొండ ఎమ్మెల్యేగా కెఈ శ్యాంబాబు, కర్నూలు ఎంపిగా బస్తిపాటి నాగరాజులు అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్‌తో పాటు తెలుగు తమ్ముళ్ల జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు అతని సతీమణికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలోని యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు కూటమి అభ్యర్థులకు అండగా నిలిచానన్నారు. రాష్ట్రంలో గాడితప్పిన పాలనకు అభివృద్ధిపథంలో నడిపించే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. ఈ కార్య క్రమంలో కార్యకర్తలు దేవేంద్రతో పాటు మరింతమంది పాల్గొనా న్నరు.

## మా జోస్యం ఫలించింది

:- బాబుకు 135 సీట్లు, కెఈ శ్యాంబాబు గెలుపుపై జోస్యం :- తిక్కయ్య స్వాములు వెల్లడి



**పత్తికొండ, జూన్ 7, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయకేతనం ఎగురవేయడం ఖాయమని, పత్తికొండ నియోజకవర్గంలో కెఈ శ్యాంబాబు ఎమ్మెల్యే అవుతాడని గత 5నెలల క్రితం తాను ముందే జోస్యంగా చెప్పానని పెద్దహుల్తి తిక్కయ్య స్వాములు చెప్పారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను 5నెలల క్రితం చెప్పిన జోస్యం ఫలించిందన్నారు. చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తాడని ఈ నియోజకవర్గానికి తిరుగులేని నేతగా, అధినేతగా కెఈ శ్యాంబాబు విజయం తథ్యమని చెప్పామన్నారు. తాము చెప్పినది చెప్పినట్లు జరగడంతో తమ శిష్య బృందం ఆనందోత్సవాలు జరిపారన్నారు. తాను గతంలో నిర్వహించిన అనేక భవిష్యవాణి పంచాంగం కూడా సఫలీకృతం అయ్యాయన్నారు. రాజకీయంగా ఈ నియోజకవర్గంలో కెఈ శ్యాంబాబు నూతన ఆరంభంగా, తిరుగులేని అధినేత అవుతారంటూ పలు విషయాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో క్రాంతి లింగన్న, టిడిపి లీగల్ సెల్ సెక్రటరీ క్రాంతి రవితేజ, క్రాంతి కుమార్, బొంతల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన 50కుటుంబాలు



**ఆదోని, జూన్ 7, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎరుకుల కాలనీకి చెందిన వైసిపి నాయకులు దాదాపు 50కుటుంబాలు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి ఇంచార్జ్ కె మీనాక్షినాయుడు సమక్షంలో ఇందిరానగర్ టిడిపి ఇంచార్జ్ ఐసి రామకృష్ణ అడ్వకేట్ ఆధ్వర్యంలో ఎరుకుల కాలనీవాసులు రామన్న, అంజి, వసంత, హనుమంతు, చిట్టితో పాటు దాదాపు 50కుటుంబాలు అలాగే లక్ష్మమ్మ నగర్ కాలనీలోని వైసిపి నాయకులు వాల్మీకి కృష్ణ, వాల్మీకి నరసన్న వారి 50కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. వీరికి మీనాక్షినాయుడు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు వలి, రంగన్న, శేఖర్, శంకర్, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్
## విజయభాస్కర్‌గౌడ్‌కు పలువురు అభినందనలు



**దేవనకొండ, జూన్ 7, ప్రభాతవార్త :** టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్పలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పలువురు దేవనకొండ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేవిధంగా ముందుకెళ్తామన్నారు. తమవంతుగా ప్రతి నాయకుడు, కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 164సీట్లతో ఎన్‌డిఏ కూటమికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు.

## వైసిపి పదివేల మెజార్టీని గల్లంతు చేశాం..!

:- పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం
:- కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేస్తాం
:- టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి

**పెద్దకడుబూరు, జూన్ 7, ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో గత 2019ఎన్నికల్లో వైసిపి పార్టీకి వచ్చిన దాదాపు 10వేల మెజార్టీని ఈ ఎన్నికల్లో గల్లంతు చేసి తిరిగి టిడిపి పార్టీకి 150ఓట్ల మెజార్టీ తీసుకొచ్చామని ఇది కార్యకర్తల కృషి వల్లే సాధ్యమైందని మండల టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని వచ్చే ఐదేళ్లలో చంద్రబాబు నాయకత్వంలో రాజధానితో పాటు పోలవరం, ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ తదితర ముఖ్య వాటిని పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రేషన్ డీలర్లు, వంట ఏజెన్సీలు, వాలంటీర్లు తదితర పోస్టులు ఇచ్చి వారికి న్యాయం చేస్తామన్నారు. ఇంకా గ్రామంలో ఏవైనా పోస్టులు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అందరితో మాట్లాడి ప్రతిఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందని గ్రామంలో ఎవరు అల్లర్లకు పాల్పడకూడదని ఆయన సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసుకుందామన్నారు. నౌలకల్ గ్రామ టిడిపి నాయకులు నరసయ్య, నాగేష్, మానప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపికి ఓటర్లు కర్రు కాల్చి వాతే పెట్టారు..!

:- టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు



**తుగ్గలి, జూన్ 7, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన రాష్ట్ర, పత్తికొండ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసిపి పార్టీకి కర్రు కాల్చి వాతే పెట్టారని ఆ పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు మనోహర్ చౌదరిఇ, కృష్ణమూర్తి చౌదరి, తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మలు రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడంతో ఆ గ్రామంలోని సుంకులమ్మ అవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కును చెల్లించుకున్నారు. అలాగే పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కూటమి అభ్యర్థులను చరిత్రలో నిలిచిపోయేలా రాష్ట్ర ప్రజలు అత్యధిక స్థానాల్లో గెలిపించారని అన్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలో ఊహించని ఫలితాలు వెలువడడంతో వైసిపి నాయకులు ఎక్కడ పొరపాటు చేశామా..?అంటూ ఆలోచనలో పడిపోయారన్నారు. ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్న ఏ ప్రభుత్వమైనా తగిన మల్యం చెల్లించుకోక తప్పదని తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఈ కార్య క్రమంలో మైరాముడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబిరుచి మదు అద్వర్యంలో
## కార్యాలయంలో సంబరాలు



**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్రము ముచ్చటగా మూడవ సారి ప్రదానిగా ప్రమాణస్వీకారము చేస్తు మోడీ హ్యాట్రిక కొట్టడము నంద్యాలలో నంద్యాల జిల్లాకోఆర్డినేటరు అబిరుచి మదు అద్వర్యంలో కార్యాలయంల కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఇండియాకు మూడవ సారి మోడా ప్రదాన మంత్రిగా ప్రమాణ స్వీకారము చేస్తున్న సందర్భముగా నంద్యాలల్లో బిజేపి నేతలు కసెట్టి చంద్రశేఖరు, కృషిమూర్తి, స్వామిరెడ్డి బాలముని, మహిళా మోరా ్చనాయకురాలు స్వాతి, కిసాన్ మోర్చాజిలాల అద్యక్షలు రామకృష్ణారెడ్డి అరుణ, ఉపేంద్రరెడ్డి లక్ష్మిరెడ్డి ఇనుగురురమేష్‌బాబు గాంద్ల ఈశ్వర్, సాయి, నాగమద్దిలేటి, మోహన్‌రెడ్డిరామసుబ్బారెడ్డి గుర్రబ్రహ్మచశివయ్య మదు, భరత షణ్ముఖ, శివయ్య, లక్ష్మినరసింహ, శ్రీనాద్, సుబ్బారావు, మల్లేశ్వరగౌడ్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ వేసవి శిక్షణ శిబిరం



**ఆళ్లగడ్డ, జూన్ 7, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డశాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం శుక్రవారం లైబ్రెరియన్ అరుణకుమారి అధ్వర్యంలో ఘనంగా ముగిసింది. ఈవేసవి విజ్ఞాన శిబిరం ఏప్రిల్ 29న ప్రారంభమై జూన్ 6వ తేది వరకు విద్యార్థులకు పుస్తక పఠనం, క్విజ్, స్పోకెన్ ఇంగ్లీషు, స్పోర్ట్స్ గేమ్స్‌లతో పాటు సామాజిక బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డు జడ్జీ కాశిబట్ల శివప్రసాద్‌రావు హాజరయి విద్యార్థులకు తల్లిదండ్రుల గొప్పతనాన్ని సమాజంలో ఉన్నత శిఖరాలకుచేరాలంటే పాటించాల్సిన పద్దతులు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించిన గ్రంధాలయ అధికారి అరుణకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పట్టణ ఎస్ఐ నాగినా, డా.ఎవి సుబ్రమణ్యం, అడ్వకేట్ షహినాబేగం, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ మౌలాలిలు ప్రత్యే అతిధులుగా హాజరయ్యారు. అనంతరం చిత్రలేఖనం, తదితర ఇండోర్, అవుట్‌డోర్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## బాష్యం, నారాయణ,
## కేశవరెడ్డి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల అగడాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని ప్రభుత్వ నిబంధనలు యద్దేచ్చగా తుంగలో తొక్కుతూ ఉన్నారని అందులో భాష్యం, నారాయణ, కేశవరెడ్డి విద్యాసంస్థలు ముందువరసలో ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణలు పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలపై డిఈఓ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుమాలిన చర్యని వారన్నారు. నగరంలోని నడిబొడ్డులో ఉన్న నారాయణ విద్యాసంస్థలు వ్యాపారంలాగ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, బెల్టులు అంటూ వ్యాపారం చేస్తున్నాయని అయినా కూడ డిఈఓ పట్టించుకోకపోవడం బాధకరమైన విషయమని అదేవిధంగా బాష్యం పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లతో పాటు ముందుగానే క్లాసులు కూడ నిర్వహించడం దారుణమైనటువంటి విషయమని విద్యా అకాడమి ఇయర్ ప్రారంభం కాకముందు అడ్మిషన్లతో పాటు క్లాసులు నిర్వహిస్తున్నా కూడ విద్యాశాఖాధికారులు పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని కర్నూలు డిఈఓ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల వద్ద ఎన్ని లక్షలు తీసుకున్నారో అన్న అనుమానాలు వ్యక్తమవుతూన్నయన్నారు. తక్షణమే జిల్లా కలెక్టరు స్పందించి వాటి గుర్తింపు రద్దుచేయాలని డిఈఓను వెంటనే ఆ పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో డిఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అక్కడ జరిగే ఉద్యమానికి నైతికబాధ్యత డిఈఓ కార్యాలయ సిబ్బంది వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈకార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఏ అశోక్, పిడిఎస్‌యూ నగర ఉపాధ్యక్షులు దామోదర్, ఏఐఎస్ఏ నాయకులు హనుమంతు, కిరణ్, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అబి, మహీంద్ర, అఖీల్, ఆనంద్, పురుశోత్తమ్, పిడిఎస్‌యు నాయకులు నరేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
## తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**సిబెళగల్ ,జూన్ 7, ప్రభాతవార్త:** మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవోఆర్డీ సందీప్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో సిబెళగల్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఇళ్లకు కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న కుళాయిల కనెక్షన్లు కాలువల్లో లేకుండా చూడాలని అలాగే ఓవర్‌హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలని, ప్రజలు తాగేందుకు వాడుతున్న తాగు నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మురికి కాలువ వల్ల దోమలు వ్యాప్తి చెందకుండా కాలువల్లో దోమల నివారణ మందులను పిచికారి చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది కూడా తరుచు గ్రామాలను సందర్శిస్తూ ప్రజల ఆరోగ్యం పై ఆరా తీస్తుండాలని ఆయన కోరారు.

## గురుకులాల్లో సీట్లు పెంచాలి



**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాల్లో ఉన్న బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల కొరకు ఎంట్రెన్స్ టెస్టు రాసిన చాల మంది విద్యార్థులు అర్హత సాధించిన సరిపడ సీట్లు లేకపోవడం వల్ల చాల మంది ఇబ్బందులు పడుతున్నారని అదనంగా సీట్లు పెంచాలని పిడిఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాయుడులు కోరారు. అనంతరం వారు డిసిఓ శ్రీదేవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందరర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో చాల మంది పేదవాళ్ళు, వలసలు వెళతారు వారి వెంట పిల్లలను తీసుకువెళ్తారు. వారి చదువులు మధ్యలో అగిపోతాయని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. చాల మంది విద్యార్థులు గురుకులకు ఎంట్రెన్స్‌లో అర్హత సాధించినా జిల్లాలో సరిపడ సీట్లు లేకపోవడం వల్ల విద్యార్థుల చదువులు మధ్యలో అగిపోతున్నాయన్నారు. విద్యార్థులను దృష్టిలో వుంచుకొని అదనంగా సీట్లు పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు తిరుపాల్, రాజు, విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ మూడోసారి
## ప్రధానిగా ఎన్నిక కావడంపై హర్షం



**కౌతాళంరూరల్, జూన్07, ప్రభాతవార్త;** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించడంతో శుక్రవారం మంత్రాలయం బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దేశంలో ఎన్‌డీయే కూటమి ఆధ్వర్యంలో కూటమి నేతలు నరేంద్రమోదీని ఎన్‌డీయే పక్ష నేతగా బలపరిచి ఎన్నుకున్నారు. మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్న సందర్భంగా కౌతాళం మండల కన్వీనర్ చిరుతపల్లి పెద్ద ఈరన్న, ఎంపీటీసీ తిప్పలదొడ్డి సర్పంచ్ మల్లయ్య, గ్రామపెద్దలు హర్ష వ్యక్తం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. నరేంద్రమోదీ సారథ్యంలో దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 101 కొబ్బరికాయలు కొట్టి
## మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

- అరాచక పాలన నుంచి రాష్టానికి విముక్తి కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు
- టీడీపీకి ఓటువేసి గెలిపించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసిన నాయకులు



**కౌతాళంరూరల్, జూన్07, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించిన రాష్ట్ర ప్రజలకు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, చెన్నబసప్ప, వెంకటపతిరాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, చెన్నబసప్ప, వెంకటపతిరాజు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడి సంచలన విజయం కోసం పోరాడిన ప్రతి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలెఎఇపారు. కూటమి పార్టీ టీడీపీ పార్టీ అఖండ విజయం కోసం పోరాడి విజయం సాధించిన సందర్భంగా కౌతాళంలో ప్రసిద్ధిగాంచిన ఖాదర్‌లింగస్వామి దర్గాలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రానికి సీఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడికి మంచి ఆయుష్షు, ఆరోగ్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరామన్నారు. ప్రజలకు మెరుగైన సుభిక్ష సంక్షేమ అభివృద్ధి అందిస్తామని, మోసపోయిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందిస్తూ కుంటుపడిన రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడిపించేందుకు సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటారన్నారు. మండలంలో ఉన్న కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నారా చంద్రబాబునాయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠరెడ్డి, జేపీస్పీ రామంజిని, మారెప్ప, కరిబసవన్నగౌడ్, మూకన్న, సిద్ధయ్య, సోమన్న, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూన్ 7,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరినట్లు ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.

## నారా లోకేష్‌ను కలిసిన ఉమాపతినాయుడు



**ఆదోని,జూన్ 7,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల కలిసి అభినందనలు తెలిపారు.

## ప్రజలతీర్పును శిరసావహిస్తున్నాం -గంగుల



**ఆళ్లగడ్డ, జూన్ 7, ప్రభాతవార్తః** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మమ్ములను అదరించిన 86 వేల మంది ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అలాగే పెద్ద ఎత్తున జరిగిన ఓటింగ్ శాతంలో ప్రజల తీర్పును శిరసావహిస్తున్నామని నీటిపారుదల సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముందుగా కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధికి సహకరిస్తామని అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఆళ్లగడ్డను ప్రశాంతంగా ఉంచేందుకు కృషిచేస్తామన్నారు. కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అనునిత్యం వారికి అండగా ఉంటామన్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చుసా_్తమన్నారు. కార్యకర్తలను, అనుచరులను కాపాడుకుంటూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల రాఘవేంద్రారెడ్డి, గోపవరం నరసింహారెడ్డి, గొట్లూరు సుధాకర్‌రెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రపల్లి టిడిపి నాయకుల అధ్వర్యంలో అంబరాన్నింటిన సంబరాలు

### -ఏవరికి కష్టం వచ్చినా అండగా నిలుస్తాం



**కర్నూలు హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్తః** చంద్రపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సాధించిన ఘనవిజయానికి అలాగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజయానికి, డోన్ నియోజకవర్గం నుంచి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి గెలుపొందిన నాయకులకు శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషిచేసిన కార్యకర్తలకు, ప్రజలకు ప్రతిఒక్కరికి జాతీయ బిసి సంక్షేమం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి గెలుపు సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ అద్వర్యంలో గ్రామంలో బాణసంచాలు కాలుస్తు భారీ ర్యాలీ ఏర్పాటు, కేక్‌కట్ చేసి గ్రామ దేవుళ్ళకు ప్రత్యేక పూజలుచేసి టెంకాయలు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా వై నాగేశ్వర్‌రావు యాదవ్ మాట్లాడుతూ ప్యాపిలి మండలం చంద్రపల్లి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చిన చంద్రపల్లి గ్రామ ప్రజలకు ప్రతిఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అలాగే ప్రజల అభిమానాలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలి. ప్రజలు అమూల్యమైన ఓటును టిడిపికి వేసి అత్యధిక భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలు, ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ముచేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. ఏవరికి కష్టం వచ్చినా అండగా నిలుస్తాం ఈకార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, గ్రామ నాయకులు నియోజకవర్గ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కణితుల కల్లోం

### జూన్ 8న వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే

**కర్నూలు హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్తః** మానవ శరీరం పనితీరు మొత్తం మెదడు మీదే ఆధారపడి పనిచేస్తుంది. మెదడులో ఏమాత్రం తేడా వచ్చినా...కల్లోలంగా మారుతుంది. జీవితం. శరీరం మొత్తం స్థంభించిపోతుంది. ఇక మెదడులో వచ్చే కణితులు ఇంకా ప్రమాదం ఈసమస్య పట్ల జాగ్రత్తగా ఉండకపోతే చాల ప్రమాదం. ప్రజలకు ఈ కణితులపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఆరోగ్యసంస్త ఏటా జూన్ 8న వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే నిర్వహిస్తుంది. కర్నూలు ప్రాంతంలో ఇటీవల కాలంలో మెదడు కణితులు ప్రమాదాలు నమోదు అవుతున్నాయి. పొరుగు రాష్ట్రమైన కర్నాటకకు చెందిన ప్రజలు కూడ కర్నూలుకే వస్తున్నారు. గతంలో బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు మన కిమ్స్ కర్నూలు అత్యాధునిక వైద్యపరికరాలు అందుబాటులోకి రావడం వల్ల మెదడులో వచ్చిన కణితులను తొలగించే వైద్యం సులభతరమైంది. మెదడులో కణితులు ఉన్నాయా లేదా అనేది నిర్ధారించడానికి మూడు రకాల పరీక్షలు ఉన్నాయి. మొదటిది క్లినికల్, రెండోవది రెడియాలజి, మూడవది సర్జికల్ ద్వారా నిర్ధారిస్తారు. ఇందులో సిటిసా ్కన్, ఎంఆర్ఐ స్కాన్‌లో తేలిపోతుంది. కానీ కొందరిలో సర్జికల్ ద్వారా కూడ నిర్ధారణ చేయవచ్చు. ఈస్కాన్‌లలో కణితులను నిర్ధారణ చేసుకున్న తరువాత చికిత్స ప్రారంభిస్తారు. మెదడు కణితులను బట్టి చికిత్స మెదడులో ఏర్పడిన కణితులను గ్రేడ్ 1, 2, 3, 4 విభాగాలుగా విభజించి చికిత్స అందిస్తాం. అలాగే కణితుల స్థానంపై కూడ అధారపడి చికిత్స ఉంటుంది. గ్రేడ్-1, 2 లలో ఉన్న కణితులు 3 సె.మి.తక్కువగా ఉంటే రెడియోషన్ ద్వారా తగ్గించవచ్చు దీని ద్వారా వారు సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చు. అయితే గ్రేడ్-3, 4 కణితులు ఉంటే జీవిత కాలం జీవించే అవకాశం తక్కువగా ఉంటుంది. రెడియేషన్ థెరఫి, కిమోథెరఫి వంటి అత్యాధునిక చికిత్స అందుబాటులో ఉన్నాయి. ఈకణితులను త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే మంచిది.

# అమాత్య పదవి 40 రోజుల శ్రమకా ?

# 5సంవత్సరాలు ఎల్లలుదాటి సుదీర్గ కష్టానికా?





**నంద్యాల,జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి కూటమి అభ్యర్తులు బారీ విజయం సాదించారు,ఇక రాష్ట్రంలో కొత్తగా తెలుగు దేశం పార్టి కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న తరుణంలో అమాత్య పదవుల కోసం మళ్లీ పోటీ ఏర్పడబోతుంది., రాష్ట్రం ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ఈ నెల 12వ తేదిన ప్రమాణ స్వీకారము చేస్తున్నారు. అయనతో పాటు మంత్రులుగా 25 మంది కూడా ప్రమాణ స్వీకారము చేయబోతుండగా అ అమాత్య పదవి కోసం చాలా మంది అశావాహులు అశలు పెంచుకుని ఉన్నారు. అయితే నంద్యాల జిల్లా నుండి అదినుండి అంటే ఎన్నికల కోడ్ రాక ముందునుండే బిసికి మంత్రి పదవి అంటు ప్రచారము తారా స్థాయిలో జరుగుతోంది,. అయితే ఇటీవల మరో వ్యక్తి పేరు తెర మీదకు రావడము జరుగుతోందని అయితే 40 రోజుల క్రితము నియోజక వర్గంలోకి వచ్చి శ్రమించిన వ్యక్తి మంత్రి పదవా?లేక 5సంవత్సరా లనుండి జిల్లా ఎల్లలు దాటి అక్కడున్న రెండు జిల్లాల పరిస్థితిని చక్కబెట్టిన వ్యక్తి బిసి అబిమానులు అంటున్నారు.వాటితో పాటు నంద్యాల, కర్నూలు జిల్లాలో కూడా జిల్లాల నాయకులు కూడా బిసికే మద్దత్తు ఇస్తున్నారు. వివరాలోకి వెల్లితే తెలుగు దేశం పార్టి 2019 బారీ ఓటమిని చూసిన పిదప నంద్యాల జిల్లా బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి కాలికి బలపము కట్టుకుని కోస్తా జిల్లాల్లో నిత్యము సంచరించి అక ్డున్న వారిన ఒకే తాటిపైకి తెచ్చి నేడు విజయదురంబి చేకూర్చారు. అందులో బాగంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల కోఅర్డినేటరుగా ఉండి పార్టిని అక్కడ బ్రతికించారు. నేడు అక్కడ అందరు ఒకే తాటిపైకి రావడము ఎన్నికల్లో బారీ విజయం సాదించారు. నెల్లూ ప్రకాశ్ చాలా వరకు నూటికి 95 శాతము విజయం సాదించారు దీనికి కారణము బిసి 5సంవత్స రాలు పడ్డ సుదీరగ కష్టమే అలాగే కర్నూలు నంద్యాల జిల్లాల్లో చాలా వరకు పార్టి కోసం ప్రశమించిన వ్యక్తుల్లో బిసినే ప్రముఖుడని పార్టి అద్యక్షునికి కూడా తెలుసు అయితే నేడు రాష్ట్రంలో తిరుగు లేని పార్టిగా అవతరించింది. అందులో బిసి కూడా ఇక్కడున్న సమీప అభ్యర్థి కాటసానిపై బారీ మెజార్టి 25566 ఓట్లమెజార్టీతో విజయం సాదించారు. అయితే ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి కేవలము ఎన్నికల సమయంలో అ నియోజక వర్గానికి వచ్చి విజయం సాదించినంత మాత్రమున అతనికి అమాత్య పదవి కట్టబెట్టుతున్నారనే ప్రచారము ఉంది.దీనికి తోడు అదే నియోజక వర్గంలో ఎన్నికల కంటే ముందుకు ఎలా ఉండేదో అందరికి తెలుసు అలాంటి నియోజక వర్గంలో ఒక వ్యక్తి బాద్యతలు అప్పగించడములో కూడా బిసి కీలక పాత్ర పోషించి అక ్డ కూడా పార్టిని జీవము పోయించాడు. రాష్ట్రంలో యువగళ యాత్రో మొదటి సీటు అ నియోజక వర్గ ంలోకి వ్యక్తికి మొటిటగా ప్రకటించారు.దీనితో బిసి సహకారముతో అట్టడుగున ఉన్న పార్టిని అక్కడ తారాస్థాయికి తెచ్చారు. కాని చివరి నిమిషములో అతనిని కాదని మరో వ్యక్తి అవకాశము కల్పించారు.అయన విజయం సాదించారు అంత వరకు బాగనే ఉంది.కాని అమాత్య పదవి ఇస్తారని ప్రచారము చేయడము చాలా అన్యాయము. ఎప్పుడో మా నాయన ముఖ్యమంత్రిగా పని చేశారు నేను కూడా కేంద్రములో చేశానని చెప్పుకుంటున్నారు.అయితే అది గడచి పోయిన కాలం ఇప్పుడు ఉన్నది ఏమిటి అనేది అక్కడ ప్రశ్న 5సంవత్సరాల పాటు పార్టి కోసం కాలికిబలపము కట్టుని తిరిగి కోట్లు ఖర్చు చేశారనే వాదనలు కూడా ఉన్నాయి. అలాంటి వ్యక్తి బిసి నేడు అమాత్య పదవి అయనకు రావాలనే అందరం అశిద్దాం వస్తుంది కూడా ?ఎందుకంటే కష్టము అలాంటి మరీ ?

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

# ఈ-డిజిటల్ ఓపి కౌంటర్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (ఎబిహెచ్ఎ) ఈ-డిజిటల్ ఓపి కౌంటర్ ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆసుపత్రికి దాదాపు 3000 వేల మంది పేషెంట్లు వస్తుంటారని ఆసుపత్రి అవరణలో ఉన్న ఓపి కౌంటర్‌లు 4 మరియు పిడియాట్రిక్ మరియు గైనిక్ విభాగంలో ఓపి కౌంటర్లు ఉన్నాయి. అందులో భాగంగా శుక్రవారం ఆయుసా ్మన్ భారత్ ఈ డిజిటల్ ఓపి కౌంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని వలన రోగులు క్యూలైన్లో కూర్చొని ఎక్కువసేపు సమయాన్ని వృదాచేయకుండా వారి యొక్క స్మార్ట్ ఫోన్ ద్వారా డిజిటల్ స్కాన్ అండ్ షేర్ ద్వారా ఏటిఎం ఫోన్‌పే, ఆభాయాప్ ద్వారా క్యూర్ కోడ్ స్కాన్‌చేసి ఓపి టోకెన్ నం.ద్వారా ఓపి జనరేట్ అవుతుంది. ఇందులో కేవలం ఒక నిమిషం వ్యవధిలోనే ఓపి జనరేట్ అవుతందని తెలియజేశారు ఆసుపత్రి ఇవి కాకుండా అదనంగా మరో రెండు కౌంటర్లు త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, బయో కెమెస్ట్రీ హెచ్‌వోడి డా.పద్మవిజయ, ఎఆర్ఎంఓ, ఆరోగ్య కో-ఆర్డినేటర్ డా.వెంకటరమణ, ఆసుపత్రి అడ్మిస్ట్రేషన్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, డా.సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్నూలు ఫస్ట్ ఎయిర్ బస్ రెస్టారెంట్ ప్రారంభం

### :- ఇండియాలో నాల్గవ విన్నూత్న హోటల్

### :- హాజరైన ప్రముఖులు టిజి వెంకటేష్,కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కెవి సుబ్బారెడ్డి,ఇర్షాద్



**కర్నూలు రూరల్,జూన్ 7,ప్రభాతవార్త :** కర్నూలు నగర శివారు ప్రాంతం దూపాడు వద్ద వ్యవస్థాపకులు హఫీజ్,రసీద్,షేక్షావలి,మహేష్,రాజు,రఘు,అలితాఫ్,సలీంల ఆద్వర్యంలో శుక్రవారం కర్నూలు ఫస్ట్ ఎయిర్ బస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ



వ్యాపారవేత్త,మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, కోడుమూరు వైసిపి సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి,ఇర్షాద్‌ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దాదాపు 6ఎకరాల సువిశాల విశాలమైన ప్రాంతంలో అహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ కర్నూలు ఎయిర్ బస్ ఫ్లైట్ రెస్టారెంట్ చూడడానికి సమీపంలోని పలు ప్రాంతాల ప్రజలు సందర్శించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రథమంగా కర్నూలు యువకులు స్థాపించిన కర్నూలు ఫస్ట్ ఎయిర్ బస్ రెస్టారెంట్ విన్నూత్నంగా ఉందన్నారు. అధునాతన సదుపాయాలతో ప్రజలందరికీ రుచికరమైన వంటకాలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. కావున ప్రజలందరు ఈ ఫ్లైట్ ఎయిర్ బస్ రెస్టారెంట్‌ను సందర్శించి వంటకాలని రుచి చూడాలని ఆయన కోరారు. మద్య తరగతి ప్రజలకు కూడా అందుబాటు ధరలతో ఎయిర్ బస్ రెస్టారెంట్ సేవలు అందిస్తుందని తెలిపారు. రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 11ప్రాజెక్టులు నేడు నిర్వహణ జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఇండియాలో నాలుగు ప్రాంతాల్లో ఇలాంటి రెస్టారెంట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. వాటిలో ఢీల్లీలో రెండు,లుథియానాలో ఒకటి,కర్నూలులో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా

### - జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడును పరామర్శించిన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు..



**వెల్దుర్తి,జూన్7,ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అన్నారు.ఇటీవల జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపలి ్ల సుబ్బరాయుడు కిందపడి కాలికి తీవ్రంగా గాయమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్యాంబాబు శుక్రవారం బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారి కెఇ శ్యాంబాబు వెల్దుర్తి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లికి రావడంతో సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యేకు వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు.మండలంలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు.మండలంలో పార్మాసెటికల్ కంపెనీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జయరాముడు,లక్ష్మీరెడ్డి,రామాంజనేయులు, అమర్‌నాథ్‌గౌడ్, రామక్రిష్ణఆచారి,సుధాకర్‌గౌడ్, కోదండ పాణి, మురళిరెడ్డి,గిరినాథ్,రామక్రిష్ణ,శేఖర్‌గౌడ్,నాయిబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వి.లక్ష్మీనాథ్,గోపాల్,రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 15న అండర్-10, 13, 15

## జిల్లాస్థాయి విలువిద్య ఎంపిక పోటీలు

**కర్నూలు హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని స్థానిక డి.ఎస్.ఎ అవుట్‌డోర్ స్టేడియం నందు ఈనెల 15న ఉదయం 10 గంటలకు అండర్-10, 13, 15 జిల్లా_స్థాయి విలువిద్య ఎంపిక పోటీలు మరియు టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22, 23 తేదిల్లో విజయవాడలోని శాతవాహన డిగ్రీ కళాశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొంటారని కర్నూలు జిల్లా విలువిద్య సంఘం కార్యదర్శి కె నాగరత్నమయ్య తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9393855460, 9032104158 ఫోన్ నంబర్లను సంప్రదించాలి.

## పాఠశాల రీ ఓపన్‌లో స్వల్ప మార్పులు

### ఒక రోజు అలశ్యంగా పాఠశాలలు తిరిగి ప్రారంభము?

### ముఖ్యమంత్రి ప్రమాణ స్వాకారము ఉన్నందుకే

**నంద్యాల, జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో ఈ నెల 12వ తేదిన పాఠశాలు తిరిగి ప్రారంభము



కావల్సి ఉండగా ఒక రోజు అలశ్యంగా ప్రారంబించనున్నట్లు తెలుస్తోంది.వివరాలోకి వెల్లితే ఇటీవల దేశ వ్యాప్తంగా పార్లమెంటు, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికులు నిర్వహించారు.,ఇందులో కేంద్రములో బిజేపి అత్యదిక స్థానాలు సాదించి ఈనెల 9వ తేదిన ప్రదానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారము చేపస్తున్నారు. అదే విదముగా రాష్టఓ కూటమి బారీ విజయాన్ని సాదించింది, అందులో బాగంగా ఈనెల 12వ తేదిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారము చేస్తున్నారు. అయితే అదే రోజు 2024-2025 విద్యా సంవత్సరము పాఠశాలలు పున:ప్రారంబము కానున్నాయి. దీనితో పాఠశాల రీ ఓపన్‌ను 13వ తేదగికి వాయిదా వేయాలని ఎమ్మెల్సీ రామకృష్ణ విద్యాశాఖ కమీషనరు ప్రవీణ్‌ప్రకాశ్‌ను వినతి పత్రముతో కోరడము జరిగింది.దీనితో ఎపిలో సూళ్ల రీ ఓపన్ ఒక రోజుకు వాయిదా పడే అకాశము లేక పోలేదు.కాగా రాష్టంలో పాఠశాలలకు ఏప్రిల 24నుండి జూన్ 11వరకు దాదాపు 50రోజుల పాటు విద్యావాఖ వేసవి సెలవులు ప్రకటించింది.దీనితో తిరిగి రీ ఓపన్ చేస్తున్న రోజే ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారము కావడముతో జరుగుతోంది, దీనితో పాఠశాలు ఒక రోజు అలశ్యంగా తెరుచుకోనున్నాయని సమాచారము.

## అనారోగ్యంతో ఎంపిటిసి మృతి



**ఆదోని,జూన్ 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలసందగుత్తి,బసరకోడు,సలకలకొండ గ్రామాలకు చెందిన వైసిపి పార్టీ ఎంపిటిసి యం పెద్ద పెద్దయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పలువురు వైకాపా నాయకులు,కార్యకర్తలు ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందన్నారు.